TIMES OF VARTHA (08-05-24)ff_times of varha main (13-2).qxd 5/8/2024 6:11 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 08- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 298 | పేజీలు 08 | వెల : 6/-


## కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలి

- హన్మకొండ, వరంగల్‌లో రోడ్‌షోలో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - వరంగల్ ప్రతినిధి

ఏం అభివృద్ధి చేసినవో చెప్పినంకనే వరంగల్‌కు రావాలని ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. వరంగల్‌లో విమానా శ్రయాన్ని పునరుద్ధ రించలే.. అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించలే.. కాజీపేటకు మంజూరైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించి చివరకు కాజీపేట రైల్వే జంక్షన్‌ను రద్దు చేసే పరిస్థితికి తీసుకొచ్చిండు.. వీటిపై సమాధానం చెప్పినంకనే వరంగల్‌కు రావాలని అన్నారు. మంగళవారం సాయంత్రం హన్మకొండ చౌరస్తాలో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రోడ్డుషోలో సీఎం ప్రసంగించారు. ప్రధాని మోడీ వరంగల్‌కు ఎన్ని కోట్ల నిధులిచ్చిండ్రో చెప్పాలన్నారు. వేయిస్తంభాల గుడికి ఏం గుర్తింపు ఇచ్చిండ్రు ? ఏం ఇవ్వకుండా బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి ? అని ప్రశ్నించారు. బిడ్డకు బెయిల్ ఇప్పించుకునేందుకు కార్యకర్తలను ఫణంగా పెట్టి బీజేపీతో కేసీఆర్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్



నుంచి ఒక నేతను బయటకు పంపి ఆ నేతకే బీజేపీ టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తుందన్నారు. డిసెంబర్‌లో కేసీఆర్‌ను ప్రజలు బండకేసి కొట్టినా ఆయనలో మార్పు రాలేదన్నారు. కారు షెడ్డుకు పోయిందని, దీంతో కేసీఆర్ బస్సులో బయల్దేరిండన్నారు. వరంగల్ నగరాన్ని రెండో రాజధానిలా అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంచనాలను

మిగతా 8లో..

## తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్ఎస్సే..

- పాత పథకాలే అమలు చేస్తలే..
- బీజేపీ.. దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ
- మోడీ మళ్లీ వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు '400 పార్'
- కామారెడ్డిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు ఇస్తే దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. ఎవరికైనా తులం బంగారం వచ్చిందా..? చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తమన్నారు. స్కూటీలు రాలే కానీ లూటీలు మొదలైయ్యాయి' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రోడ్‌షో, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. '9వ తేదీ లోగా రైతుబంధు వేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయనే కుట్ర చేసి, ఎన్నికల కమిషన్‌కు చెప్పి బంద్ చేయించిండు' అని ఆరోపించారు. "కరెంటు వస్తుందా..? పొలాలు ఎండుతున్నాయి.. కేసీఆర్ ఉన్నప్పుడు ఉన్న కరెంటు ఇప్పుడు ఎక్కడికి పోయింది. మంచినీళ్లు వస్తున్నాయా..? భగీరథతో బ్రహ్మాండంగా నీళ్లు ఇచ్చాం. మరి ఇప్పుడు ఏమైంది. ధాన్యం కొంటున్నారా..? వరికి బోనస్ బోగస్ అయింది. ఊర్లకు పోవుడు.. ఒట్లు పెట్టుడు కేసీఆర్‌ను తిట్టుడే రేవంత్‌రెడ్డి పని అయింది. పని చేసే సిపాయి ఎక్కడైనా ఒట్టు పెడతాడా..?" అని ప్రశ్నించారు.

### అబ్‌కి బార్.. పెట్రోల్ డీజిల్ '400 పార్'



'దేశ ప్రధానిగా మోడీ పదేండ్లుగా పని చేసిండు. 150 హామీలు ఇచ్చిండు. ఒక్క హామీ నెరవేరిందా..? సబ్‌కా వికాస్ అంటూ సబ్‌కా సత్యనాశ్ చేసిండు. ఎక్స్‌పోర్ట్స్ బంద్ అయ్యాయి. ఇన్‌పోర్ట్స్‌లు పెరిగాయి. మేకిన్ ఇండియా.. డిజిటల్ ఇండియా అన్నాడు. ఏమైనా జరిగిందా..?' అని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు జరగలేదని, రూపాయి విలువ

మిగతా 8లో..

## రాజస్థాన్‌కు షాకిచ్చిన ఢిల్లీ.. రాజస్తాన్‌పై 20 పరుగుల తేడాతో ఢిల్లీ గెలుపు




న్యూఢిల్లీ: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక రాణించాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. అభిషేక్ పొరెల్(65), జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50) అర్ధసెంచరీలతో చెలరేగడంతో ఢిల్లీ జట్టు 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఛేదనలో రాజస్తాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 201పరుగులే చేసింది. దీంతో ఢిల్లీ జట్టు 20 పరుగుల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి ఎగబాకింది. ఛేదనలో భాగంగా రాజస్తాన్ ఓపెనర్లు జైస్వాల్(4), బట్లర్(19) నిరాశపరిచినా.. సంజు(86బీ 46బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటరి పోరాటం చేసి ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో వివాదాస్పద క్యాచ్‌కు ఔటయ్యాడు. రియాన్ పరాగ్(27), దూబె(25), బట్లర్(19) ఫర్వాలేదనిపించినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నిరాశపరిచారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుల్దీప్‌కు దక్కింది. ఢిల్లీ బౌలర్లు ఖలీల్ అహ్మద్, ముఖేశ్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. అంతకుముందు తొలి వికెట్‌కు ఫ్రేసర్, అభిషేక్ 4.1ఓవర్లలో 60పరుగులు చేసి గట్టి పునాది వేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి శుభారంభం దక్కింది. ఆసీస్ యువ ఓపెనర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50బీ 20బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు విధ్వంసం సృష్టించాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లో ఒకటే ఫోర్ కొట్టినా.. ఆ తర్వాత సందీప్ శర్మ, అవేశ్ ఖాన్‌లను ఉతికేశాడు. ఆవేశ్ వేసిన నాలుగో ఓవర్లో రెచ్చిపోయిన మెక్‌గుర్క్ వరుసగా.. 4, 4, 4, 6, 4, 6 బాది అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఫ్రైజర్ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీని కొట్టాడు. దీంతో ఈ సీజన్‌లో మరోదఫా ఫ్రైజర్ 20బంతుల్లోనే అర్ధసెంచరీని నమోదు చేశాడు.



## మూడో దశలో 61.45 శాతం పోలింగ్

- అస్సాంలో అత్యధికంగా 74.86 శాతం పోలింగ్
- మహారాష్ట్రలో అత్యల్పంగా 53.63 శాతం పోలింగ్
- ఓటు వేసిన ప్రధాని మోడీ, అమిత్ షా, ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో చెదురుమదురు హింసాత్మక సంఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల మూడవ దశ పోలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 93 లోక్‌సభ నియోజకవర్గాలలో జరిగిన ఎన్నికలలో 61.45 శాతం పోలింగ్ నమోదైంది. అస్సాంలో అత్యధికంగా 74.86 శాతం పోలింగ్ నమోదు కాగా తరువాతి స్థానంలో 73.93 శాతంతో పశ్చిమ బెంగాల్ నిలిచింది. మహారాష్ట్రలో అత్యల్పంగా 53.63 శాతం పోలింగ్ నమోదు కాగా 56.01 శాతం ఓటింగ్ శాతంతో బీహార్ కొంత మెరుగ్గా ఉంది. ఉదయం 7 గంటలకు ప్రారంభన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు చాలాచోట్ల ముగిసింది. మూడవ దశ ఎన్నికలలో మొత్తం 17.24 కోట్ల మంది ఓటర్లు ఉండగా వీరిలో 8.39 కోట్ల మంది మహిళలు. గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలలో 55.22 శాతం ఓటింగ్ శాతం నమోదైనట్లు ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పోటీ చేస్తున్న గాంధీనగర్ నియోజకవర్గంలో ప్రధాని నరేంద్ర మోడీ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమిత్ షా అహ్మదాబాద్‌లో ఓటు వేశారు. కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా(గుణ), మాన్సుఖ్ మాండవీయ(పోర్బందర్), పరషోత్తమ్ రూపాల(రాజ్‌కోట్), ప్రహ్లాద్ జోషి(ధార్వాడ్), ఎస్‌పి సింగ్ బఘేల్(ఆగ్రా) నుంచి బరిలో దిగారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యులు పలువురు సమాజ్‌వాది అభ్యర్థులు గా పోటీలో ఉన్నారు. 10 స్థానాలలో 55.13 శాతం ఓటింగ్ నమోదైంది. తన భార్య డింపుల్ యాదవ్ పోటీ చేస్తున్న మెయిన్‌పురి నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను లూటీ చేయడానికి బిజెపి కార్యకర్తలు ప్రయత్నించారని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసు స్టేషన్లలో బంధించారని ఆయన తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో 66.87 శాతం పోలింగ్ నమోదైంది. దాద్రా, నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూలో 65.23 శాతం, గోవాలో



72.52 శాతం, కర్నాటకలో 66.05 శాతం, మధ్యప్రదేశ్‌లో 62.28 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి తెలిపింది. పశ్చిమ బెంగల్‌లోని నాలుగు నియోజకవర్గాలలో అక్కడక్కడ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ముర్షిదాబాద్, జాంగిపూర్ స్థానాలలో టిఎంసి-బిజెపి, కాంగ్రెస్‌సిపిఎంకూటమి కార్యకర్తలు పరస్పరం ఘర్షణ పడ్డారు. ముర్షిదాబాద్‌లో అత్యధికంగా 76.49 శాతం ఓటింగ్ నమోదు కాగా.. మాల్దాహా దక్షిణ్‌లో

మిగతా 8లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

### రోడ్లన్నీ జలమయం, భారీగా ట్రాఫిక్

### మెట్రో రైళ్లకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు ఒక గంటపాటు కురిసిన వాన నగరాన్ని అతలాకుతలం చేసింది. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. రోడ్లన్నీ వరద నీటితో నిండిపోయాయి. కాలనీలు అంధకారంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో సాధారణంగా వానపడితే.. మరికొన్ని ప్రాంతాల్లో 6, 8, 10 సెం.మీ.లు వర్షం కురిసింది. దీంతో గత కొంత కాలంగా ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గ్రేటర్ ప్రజలు ఈ వర్షంతో కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. నగరంలో కుండపోత వర్షంతో పలు ప్రదేశాల్లోని రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రధాన రోడ్లలో, కాలనీల్లో సైతం కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ సమస్య, బలమైన ఈదురుగాలు వంటివి చోటుచేసుకున్నవి. రోడ్లపైన, కాలనీల్లోనూ విరిగిపడిన చెట్ల కొమ్మలు, డ్రైనేజీ పొంగిపొర్లాయి. మియాపూర్ లో అత్యధికంగా 10 సెం.మీ.లు, సికింద్రాబాద్ ప్రాంతాల్లో 8 సెం.మీ.లు, కూకట్‌పల్లిలో 7 సెం.మీలు వర్షం కురిసినట్టు అధికార



వర్గాలు వెల్లడిస్తున్నాయి. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనాలు బారులుతీరాయి. ఐటి కారిడార్‌లో వాహనాలు భారీ వర్షంతో ట్రాఫిక్ సమస్యకు గురయ్యాయి.

### జిహెచ్ఎంసి కమిషనర్ సమీక్ష

నగరంలో.. పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా రోడ్లపై నిలిచిపోయిన నీటిని జిహెచ్ఎంసి డిఆర్ఎఫ్ సిబ్బంది తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లపై నిలిచిపోయిన నీటితో వాహనదారులు బ్బందులకు గురయ్యారు. వర్షం కారణంగా అధికారులతో సమావేశమైన జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ .. పరిస్థితులపై సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులందరూ తమతమ ప్రాంతాల్లోని పరిస్థితిని సమీక్షించాలని కమిషనర్ ఆదేశించారు.

## ఎంఎల్‌సి కవిత, కేజ్రీవాల్ జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన ఇడి కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత జ్యూడీషియల్ కస్టడీని ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ న్యాయస్థానం మరో వారం రోజులు పొడిగించింది. మరోవైపు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జ్యూడీషియల్ కస్టడీని రెండు వారాలు పొడిగించారు. మే 20 వరకు కేజ్రీవాల్ కస్టడీ పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. ఇడి కేసులో ట్రయల్ కోర్టు విధించిన జ్యూడీషి యల్ కస్టడీ మంగళ వారంతో ముగియడంతో కవిత అభ్యర్థన మేరకు ఆమెను నేరుగా కోర్టు ముందు హాజరుపరిచారు. అయితే, మరో సారి కస్టడీని పొడిగిం చాలన్న దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు న్యాయస్థానం, కవిత జ్యూడీషియల్ కస్టడీని మే 14వ తేదీ వరకు పొడిగించింది. దీంతో అప్పటివరకు ఆమె తీహార్ జైలులోనే ఉండనున్నారు. కాగా, జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న తనను కోర్టు విచారణ సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాకుండా ప్రత్యక్షం గా ప్రవేశపెట్టేలా దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని కోరుతూ కవిత చేసిన



విజ్ఞప్తిని న్యాయమూర్తి కావేరి బవేజా పరిగణనలోకి తీసుకున్నారు. ఇక మీదట కోర్టు విచారణ సమయంలో అవసరమైనప్పుడు కవితను నేరుగా హాజరుపరచాలని దర్యాప్తు సంస్థల అధికారులను ఆదేశించారు. ఇడి, సిబిఐ కేసుల్లో కవిత జ్యుడిషియల్ రిమాండ్ మంగళవారంతో ముగుస్తుండడంతో ఆమెను ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
08-05-2024


## దేశ వనరులను దోచుకునే పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలి



### నగరంలో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశ వనరులను దోచుకునే పాలకులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిడిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఐఎఫ్టియు ప్రధాన నగర కార్యదర్శి శివకుమార్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆద్వర్యంలో నిజామాబాద్ నగరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అడవిలో జీవిస్తున్న ఆదివాసులు గిరిజనులకు ప్రత్యేక చట్టాల కోసం పోరాటం చేశారని,నేడు దేశంలో పాలకులు అడవి చట్టాలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెడుతున్నారని అన్నారు. విదేశీ జపం చేస్తూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి దేశాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ దేశ వనరులను అప్పనంగా దోచి పెడుతున్నారని.దేశంలో విద్యా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్నారని, విదేశీ సామ్రాజ్యవాద దేశాలకు అనుకూలంగా ఉన్నవారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెల్ల మురళి, దేవిక, మనోజ్, రాజు, శంకర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇటలీ కాంగ్రెసోళ్ళకు ఏటీఎంగా మారిన తెలంగాణ


### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా 20వ డివిజన్ ఎల్లమ్మగుట్ట స్థానిక కార్పొరేటర్ న్యాలం రాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి బిజెపి సంకల్ప పత్రాలు ఇంటింటికి పంచుతు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిజెపి నరేంద్రమోదీ పుట్టిన బిడ్డకు సుకన్య సమృద్ధి యోజన పథకం నుంచి పండు ముసలి వాళ్లకు ఆయుష్మాన్ భారత్ వరకు అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు. దేశంలో, తెలంగాణలో బిజెపి ఎదుగుదల ఓర్వలేక ఈ ఇటలీ కాంగ్రెస్ నాయకులు బిజెపి పైన దుష్ప్రచారం చేస్తున్నారని, తెలంగాణ సోమ్మంతా ఇటలీ కాంగ్రెస్ నాయకులకు రేవంత్ దొచిపెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి తెలంగాణకు ఏమి చేసింది అని రేవంత్ గాడిద గుడ్డు పెట్టుకొని తిరుగుతున్నాడని, ఓటుకు నోటు దొంగ రేవంత్ దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ దొంగ హామీలపైన ప్రజల దృష్టి మళ్లించడానికి బిజెపి పైన బురద చల్లే ప్రయత్నం చేస్తుంది కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రజలే కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెడతారని, తెలంగాణా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ను బొంద పెట్టడం ఖాయం అని అన్నారు.13వ తేదీన జరిగే పోలింగ్ లో ఇందూర్ నగర ప్రజలందరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, కమలం పువ్వు పై ఓటు వేసి బిజెపిని, అరవింద్ పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండల సాగర్, కేసు లింగం, బెండ ప్రసాద్, విజయ్, ఓంప్రకాష్, గంగామణి, కళావతి, వివిధ సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న డా. విశారదన్ మహారాజ్ రాక.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

రాష్ట్ర ధర్మసామాజ్ అధినేత, డా. విశారాధన్ మహారాజ్, 09- 05 -2025 న,ఆర్మూర్ పట్టణానికి రానున్నారని, మాక్లూర్ మండల డియస్పి అధ్యక్షులు తెలిపారు. మాక్లూర్ మండల కేంద్రములో (07-05-2024) రోజు,మండల డి ఎస్ పి అధ్యక్షులు రమేష్ మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు . నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, కండెల సుమన్ ఎన్నికల ప్రచారానికి, ఈ నెల 9న ధర్మ సమాజ్ పార్టీ అధినేత, డా.విశారదన్ మహారాజ్, ఆర్మూర్ పట్టణ కేంద్రంగా, అంబేద్కర్ చౌరస్తా దగ్గర, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ(రోడ్ షో) లో పాల్గొనున్నట్లు, మండల డీస్పీ అధ్యక్షులు రమేష్ మహారాజ్ తెలిపారు .ఈ సభకు మాక్లూర్ మండల పరిధిలో లో ఉన్న, అన్ని గ్రామాల బీసీ , ఎస్సీ , ఎస్టి ప్రజలు, సభకు వచ్చి జయప్రదం చేయగలరని కోరారు .ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు డీఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి బాద్గుణ సాయిలు, ముఖ్య సలహాదారులు గంగాధర్, నాయకులు బి నడిపి సాయిలు, శ్రీహరి, బి లక్ష్మన్, శివప్రసాద్ (బన్ని), మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో వరుసగా రెండవ రోజైన మంగళవారం సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్ల రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ జిల్లాలో గల ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల సెకండ్ ర్యాండమైజేషన్ సోమవారం పూర్తి కాగా, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కమిషనింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల స్థానంలో అదనంగా కేటాయించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు మంగళవారం రెండవ విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 27, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయించగా, జగిత్యాల సెగ్మెంట్ పరిధిలో బీ.యూలు 4, సీ.యూలు 22, వివి.ప్యాట్లు 4 అదనంగా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్ లో ఉంచడం జరుగుతుందని,పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,సాత్విక్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా, రిజర్వేషన్లు కాపాడుకోవాలన్నా బిజెపిని గద్దె దించాలి



### రాజ్యాంగాన్ని మారుస్తామన్న అరవింద్ ఓటమికి విస్తృత ప్రచారం చేయాలి

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి కేసీఆర్ దళితులను మోసం చేశారు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికే దళిత బహుజనుల మద్దతు

### మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్న మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ కావాలన్నా కేంద్రంలో బిజెపిని గద్దె దించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నే శ్రీధర్ రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సి. మోహన్ రావు లతో కలిసి చెన్నయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని దళిత బహుజనులకు చెన్నయ్య విజ్ఞప్తి చేశారు.గతంలో ఎస్సీ,ఎస్టీల చట్టాన్ని అవమానించడంతో పాటు రాజ్యాంగాన్ని మారుస్తాం అన్న బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఓటమికి మాల సామాజిక వర్గానికి చెందిన వారంతా విస్తృత ప్రచారం చేయాలని చెన్నయ్య పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటంతో పాటు సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి దళిత సమాజాన్ని కెసిఆర్ మోసం చేశారన్నారు.ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సి. మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, జిల్లా నాయకులు దేవేందర్, సూర్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్టాల్ లో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఘనత జిల్లాకు ఉంది

### జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్న



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లాలోని మారుమూల ప్రాంతాల చెందిన ఎంతో మంది క్రీడాకారులు సాఫ్ట్బాల్ క్రీడాంశాన్ని ఎంచుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఘనత నిజామాబాద్ జిల్లాకు ఉందని జిల్లా యువజన క్రీడల అధికారి జే.ముత్తన్న అన్నారు.వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా డిచ్పల్లి మండలంలోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవి సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ముత్తన్న పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న మర్కంటి గంగా మోహన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ బాల్ క్రీడలో జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు.ఈ శిక్షణ శిబిరాలలో సాఫ్ట్బాల్ క్రీడా మెలుకువలు నేర్చుకొని జాతీయ,అంతర్జాతీయ పోటీలలో పాల్గొనాలన్నారు.ఉదయం,సాయంత్రం నిర్వహించే ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఓ కబడ్డీ కోచ్ ప్రశాంత్, సురేష్,శిక్షణ శిబిరం కోచ్ మర్కంటి గంగా మోహన్,జిల్లా కోచ్ హెచ్.అనికేత్,సీనియర్ క్రీడాకారులు సెంథిల్,అంజలి,గంగాధర్,వినయ్,సాయిలు పాల్గొన్నారు.

## మన్యం ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు చేసిన కృషి ఎనలేనిది



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అల్లూరి సీతా రామరాజు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులు.మంగళవారం రెంజల్ మండలం బోర్గాం గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్య ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.బ్రిటిష్ పాలకులను గడగడలాడించి అతి చిన్న వయసులోనే అసువులు బాసిన అల్లూరి సీతారామరాజు అమరుడన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి మన్యవాసులలో ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు నాగన్న ,షేక్ నసిర్, ఒడ్డన్న, గోపాల్ ,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయంలో పోలింగ్ సెక్టార్ అధికారుల ప్రత్యేక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో భాగంగా పాటించవలసిన నియమాలు ఇతర విషయాలపై చర్చించడానికి పోలింగ్ సెక్టార్ అధికారులతో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనలు సూచనలు సలహాలు ఇతరత్రా అంశాలపై క్లుప్తంగా చర్చించారు. పోలింగ్ అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఓ తో పాటు సెక్టార్ అధికారులు, సంబంధిత పోలింగ్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## మాన్యం వీరుని నూరవ వర్ధంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలంలోనిమాణిక్ బండార్ తండాలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని,అఖిల భారత రైతుకులి సంఘం నాయకులు, రెండు నిమిషాలు మౌనం పాటించి, విగ్రహనికి పూల మాలలువేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ, మాన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, ప్రతిఘటన పోరాటాలు నిర్మించిన మన్యం వీరుడని అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,ఆదివాసి గిరిజనుల భూములు హరితహారం పేరిట, ప్రభుత్వం గుంజుకుంటున్నాదని, ఆదివాసులకు, 9 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరిట బడా బడా కార్పొరేట్ శక్తులకు, భూములు అప్పజెప్తున్నారని, ఆయన మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు కలలు పూర్తి కావాలంటే, మరో స్వతంత్ర పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజనులు,ఏజెన్సీ ప్రాంతాలలో కుంబింగు దాడులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిలిపివేయాలని అన్నారు.కార్యక్రమంలో ఎ ఐ కె ఎం ఎస్ నాయకులు అబ్బయ్య,మాలవత్ గంగాధర్,నాయ్యుమ్ లక్ష్మన్,నరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
08-05-2024


# పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఈ నెల 13 న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. పోలింగ్ నిర్వహణకు ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే ఏర్పాట్లను సరిచేసుకోవాలని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై కలెక్టర్ సోమవారం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ ను అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేద్రాలలో ఓటర్ల కోసం నీడను అందించేలా టెంట్లు, షామియానాలు వేయించాలని, పోలింగ్ కేంద్రం బయట విధులు నిర్వర్తించే బీఎల్ఓలు, వాలంటీర్లు, ఆశ వర్కర్లకు కూడా టెంట్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క ఓటరు కానీ, పోలింగ్ నిర్వహణ విధులు నిర్వర్తించే సిబ్బంది ఎవరు కూడా వడదెబ్బ బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్లలో నిల్చునే ఓటర్లకు తప్పనిసరిగా నీడ ఉండేలా ప్రణాళికాబద్ధంగా టెంట్లు ఏర్పాటు చేయించాలన్నారు. విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. సౌకర్యాల కొరత ఉంటే తక్షణమే పనులు జరిపించాలని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సదుపాయాల లేమితో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని పోలింగ్ సిబ్బంది నుండి ఫిర్యాదులు రాకూడదని సూచించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన టేబుళ్లు, ఇతర సామాగ్రి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలతో పాటు, పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఎక్కడైనా పిచ్చి మొక్క లు, పొదలు పెరిగితే వాటిని తొలగింపజేయాలని సూచించారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీల కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. టాయిలెట్ లు శుభ్రం చేయించి, నీటి వసతితో వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పీ.ఎస్ లో ర్యాంపులు, వీల్ ఛైర్లు సరి చూసుకోవాలని, చివరి నిమిషంలో హడావుడి పడకుండా ముందుగానే ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాలలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ మంగళవారం నాటితో వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. కాగా, మోడల్ పోలింగ్ కేంద్రాలను ఆకట్టుకునేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సందేశాత్మకంగా ఏర్పాట్లు ఉండాలని హితవు పలికారు. ఎక్కడ కూడా ఏ చిన్న ఇబ్బంది తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. సెల్ కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గోమాత సంరక్షణ కోసం మోడీ ప్రత్యేక చట్టాలను ఎందుకు తీసుకురాలేదు

**గోవులను కాపాడడంలో మోడీ సర్కార్ విఫలం**

**నిజామాబాద్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి కోటగిరి శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గోవులను కాపాడడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కోటిగిరి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక ప్రెస్క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వం, హిందూ రక్షణ, గోవుల రక్షణ కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని గొప్పలు చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న గోమాత రక్షణ కోసం ఎందుకు ప్రత్యేక చట్టాలను తీసుకు రావడం లేదన్నారు. ఈ విషయంలో అదే హిందువులకు బహిరంగ చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదేళ్ల కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిన మోడీ గోవుల పట్ల ఎందుకు అశ్రద్ధగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. బిజెపి మోడీ నిరంకుశ వైఖరికి నిరసనగా తాను ఈ పార్లమెంట్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా కాపాడుకోవాలని ఏకైక నినాదంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జిల్లా ఉప వైద్యాధికారిణి విద్య ఆధ్వర్యంలో డ్రైవర్లకు, కండక్టర్లకు, ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ పేరు పెట్టుకుని ప్రజలను మభ్యపెడుతున్నారు

**విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తిన ఎంపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు గాంధీలు కాదు జహంగీర్ లని, గాంధీ పేరు పెట్టుకుని ప్రజలను మభ్యపెడుతున్నారని బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఫెరోజ్ జహంగీర్ మనవడైన రాహుల్ కు గాంధీ పేరెక్కడి నుంచి వచ్చింది.. ఆయన పేరు రాహుల్ జహంగీర్ అని ఉండాలి.. గాంధీల పేర్లు పెట్టుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ%ొ% ఎమర్జెన్సీ సమయంలో ఫెరోజ్ జహంగీర్ భార్య దివంగత పూర్వ ప్రధాని ఇందిరా గాంధీ సెక్యులర్ పదాన్ని రాజ్యాంగంలో ఎందుకు చేర్చాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా విద్యావ్యవస్థలో రిజర్వేషన్లను తొలగించింది కాంగ్రెస్ మాత్రమే అని నొక్కి చెప్పారు. కేవలం పదవి యావాకోసమే కాంగ్రెస్ దేశాన్ని మూడు ముక్కలు చేసిందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యాలకు కూడా కాంగ్రెసోళు రిజర్వేషన్లు, పౌరసత్వం అడగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడి దేశ ప్రజల జీవితాలను నాశనం చేసి తీవ్ర నష్టం చేకూర్చిందని గుర్తు చేశారు. కేవలం మత ప్రాతిపదికన యూనివర్సిటీలకు మైనార్టీ హోదా ఇచ్చి అందులో ఎస్సీ, ఎస్టీ, ఓ బీసీలకు ఉద్యోగ విద్యా అవకాశాల్లో రిజర్వేషన్లు తొలగించారని దుయ్యబట్టారు. రానున్న భవిష్యత్తులో కూడా విద్యా వ్యవస్థలో రిజర్వేషన్లను తీసేసి రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ 370 ఆర్టికల్, త్రిపుల్ తలాక్ రద్దు చేశాము కానీ ఏనాడు బీజేపీ రిజర్వేషన్లను తొలగించలేదన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే హైదరాబాద్ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీలను కూడా ముస్లిం యూనివర్సిటీలుగా మారుస్తారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విద్యా వ్యవస్థలో రిజర్వేషన్లను తీసేసి మన పిల్లలకు విద్య లేకుండా చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు




తొలగించి వారికివ్వడానికే కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణలో గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తామని ఎందుకు చేర్చలేదని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీపై బురద జల్లుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తొలగించిందే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పట్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, ఇప్పటికైనా ఈ వర్గాలు, హిందువులు కళ్ళు తెరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కూలాచారి, ప్రధాన కార్యదర్శి న్యాలమ్ రాజు, ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, ఎర్రం సుధీర్ కుమార్, బంటు రాము, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సన్మానించిన బిగాల కుటుంబ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ లో జరిగిన బస్సు యాత్ర రోడ్ షో లో పాల్గొన్న కెసిఆర్ అదే రోజు రాత్రి నగరంలోని మాజీ ఎమ్మెల్యే బిగాల నివాస గృహంలో బస చేశారు. అదేవిధంగా మంగళవారం రోజంతా అక్కడే ఉండి ఆయనను కలిసేందుకు భారీగా తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలతో ఆయన అందరితో పలకరించారు. ఇందులో భాగంగా ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. అయితే స్థానికంగా వారి నివాస గృహంలో బసచేసిన కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా సోదరుడైన టిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ బీగాలతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి కెసిఆర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కెసిఆర్ అక్కడి నుంచి కామారెడ్డిలో జరిగిన బస్సు యాత్రకు బయలుదేరి వెళ్లారు.

# బీర్కూరు మండలంలోని పలు గ్రామాలలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బైరాపూర్ , బస్వాపూర్ గ్రామాల్లో ఉన్నటువంటి ఉపాధి హామీ కూలీలను కలిసి బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గారికి మద్దతుగా బాన్సువాడ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి పాలనలో జహీరాబాద్ పార్లమెంటులో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ విద్యారంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు అందించి కేంద్రీయ విద్యాలయాలు , పంచాయతీరాజ్ పాఠశాలలను, మోడల్ స్కూల్స్కు అభివృద్ధి చేసిన ఘనత మోడీ ది అన్నారు. అలాగే జాతీయ రహదారుల నిర్మాణము పునరుద్ధరణ కొరకు జహీరాబాద్ పార్లమెంట్లో కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజా ఆరోగ్య సంరక్షణలో కుల పురోభివృద్ధి కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అంబులెన్స్ వాహనాలు తెచ్చి మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. రైల్వే రంగంలో పురోగతిని తేవడం కోసం 4814.25 కోట్లతో కొత్త రైల్వే లైన్లో తాండూరు సిమెంట్ ప్లాస్టర్ కామారెడ్డి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషనులను మంజూరు చేయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు సుగుణ , సీనియర్ నాయకులు అర్సపల్లి సాయిరెడ్డి, దావుగారి డాకయ్య ,ముత్యాల సాయిబాబా, చీకట్ల రాజు, రాజాసింగ్, నాంపల్లి శ్యామ్, శంకర్ నాయక్ ,అబ్బ శేఖర్, ధనుంజయ్, బైరాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజు, బూత్ అధ్యక్షులు, నగేష్, ప్రవీణ్, సాయి, కార్తికేయ, శశి, తోపాటు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు

# బాన్సువాడ పట్టణంలోని చమన్ గల్లీలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బిజెపి జైరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్ కి మద్దతుగా బాన్సువాడ నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో చమన్ గల్లి, కాముడు గల్లి, గొల్లవాడ లో ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకే తమ ఓటు నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్సపల్లి సాయిరెడ్డి ,దావుగారి డాకయ్య, ముత్యాల సాయి బాబా, పట్టణ అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్ రెడ్డి, చీకట్ల రాజు, రాజాసింగ్, తోట రఘువీర్, రాజేశ్వర్ రెడ్డి, శేఖర్, దాసరి గంగాధర్, దాసరి చింటూ, తోపాటు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులూ....**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ పట్టణములో 2, 15వ వార్డ్ , డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అందరు నాయకులూ కలిసి ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కార్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి కి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, మహిళలకు ఉచిత ప్రయాణంతోపాటు, 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తూ, గృహ విద్యుత్ ఉచితంగా అందజేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెత్కర్ గెలిపించినట్లయితే జహీరాబాద్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జీడీపీటీసీ నార్ల రత్న కుమార్ ,కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్, మాజీ ఎంపీటీసీలు శేఖర్ గౌడ్ , అధికార ప్రతినిది గుడాల నగేష్ ,మాజీ వార్డ్ సభ్యులు జహీర్, బిట్ల సూరి , రాయిస్ , దాసరి శ్రీనివాస్ , అజీమ్ ,పట్టణ ఉపాధ్యక్షులు మన్నన్ , కొట్టం గంగాధర్ , రఫీ ఉల్లహ , వెంకన్న యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన దాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ

టైల్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



రక్తదానం చేసిన ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ చేతుల మీదుగా మంగళవారం సర్టిఫికెట్స్ ను అందచేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సత్యనారాయణ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను రక్షించిన వారవుతారని, అనీమియా, గర్భిణీ స్త్రీల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఇదే విదంగా ఇతర స్వచ్ఛంద సంస్థలు, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకురావాలని,ఇదే విధంగా సమాజానికి ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్,జిల్లా అధ్యక్షులు బంగారు రవి,కుమ్మరి సాయికుమార్, కేతవత్ సురేష్, కల్లేటి సాయిలు,మన్నే సాయి ప్రసాద్,గటాడి సాయి కుమార్, పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం...



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం రిటైర్మెంట్ ఉద్యోగులను కరపత్రలతో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని పోచంపాడు ఎంపిటిసి జాన్ బాబు కాంగ్రెస్ పార్టీ అభిమాని ఇమ్రాన్ (మెకానిక్) ఓటర్లు ను కోరడం జరిగింది.

TIMES OF VARTHA (08-05-24)ff_times of varha main (13-2).qxd 5/8/2024 6:11 AM Page 4



# పుట్టపాక గ్రామ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం లోని పుట్టపాక గ్రామంలో %హాఎశ్రీ% ఫంక్షన్ హాల్ మండల శాఖ సమన్వయ కమిటీ కన్వీనర్ నర్రి నరసింహ సమన్వయ కమిటీ సభ్యులు మన్నె ఇంద్రసేనారెడ్డి సుర్వి యాదయ్య నారాయణపురం మండల బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు ఆడెపు పరదేశి సమక్షంలో బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖు నాడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గారిని గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త బూతుల్లో పనిచేసే అత్యధిక ఓట్లను వేయించే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమల్లో పూర్తిగా వైఫల్యం చెందింది ఓటుకు నోటు దొంగ అయిన రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎలక్షన్లలో బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి. %దీ=హ్% మండల అధ్యక్షులు ఆడెపు సురేష్ .%ఞాజూ% వైస్ చైర్మన్ చిన్నోజు బ్రహ్మాచారి. %దీ=హాం% మండల ప్రధాన కార్యదర్శి బట్టు విజయ్ కుమార్. నారాయణపురం మండలం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్. చేనేత కార్మికుల సంఘం అధ్యక్షులు వర్కాల వెంకటేశం. జక్కి విక్రం. పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క గాలయ్య. ఉపాధ్యక్షులు సుక్క బిక్షపతి. ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్. వార్డు నెంబర్ దోటి లింగయ్య. తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనివద్ద కాంగ్రెస్ నాయకుల ప్రచారం

### పండ్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ఈరోజు గ్రామ తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎలక్షన్స్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ %వీూ% అభ్యర్థి నీలం మధు గారిని గెలిపించాలని గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు ఉపాధి హామీ కూలీలకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాజ రమేష్,మల్లేశం, కాకి రాజయ్య, రమేష్, కర్ణాకర్ రెడ్డి, బుచ్చయ్య, రాములు, జంగి పర్శయ్య,, ఆకుల రాజు, ఆకుల ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

# బొర్లం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ తరపున బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డిఆదేశాల మేరకు మంగళవారం బాన్సువాడమండలం బోర్లం గ్రామంలో 214 బూతు లో ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి , బూత్ కమిటీఅబ్జర్వర్ దడిగేహైమద్, గొబ్బురుజనార్దన్ రెడ్డి ,ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. మన జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ కుమార్ షట్కార్ నికాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేసి భారీ ఎత్తున పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీ పథకాలను వివరించడం జరిగింది.ఆగస్టు 15 లోపు పంట రుణాలు౨ండులక్షలు రుణమాఫీఅమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇంటింటికి తిరిగి చేతుగుర్తుకు ఓటేయాలని ఓటరు మహాశయులను ప్రజలనుఅభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి , పెద్ద పట్లోళ్లదేవేందర్ రెడ్డి,సునుగురుపెద్ద బసవయ్య సదర్స్ దడిగే హైమద్ , షేక్ మహబూబ్ ,జామా మజీద్ బోర్లం ప్రెసిడెంట్ హర్షద్ ఖాన్, మజీద్ కమిటీ సెక్రటరీ సయ్యద్ మంజూరు, మన్నే బలరాం, టేకుల సాయిలు, మన్నే దత్తు కుమార్, దిల్దార్ ,బూత్ అబ్జర్వర్స్ మద్దెలచెరువుగంగారాం,బేగరి సాయిలు (సెంట్రింగ్),కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పట్టణానికి విచ్చేయనున్న మందకృష్ణ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ ను గెలిపించాలని కోరుతూ, మే 9న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పట్టణాన్ని విచ్చేయుచున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చిందని, వర్గీకరణ పై నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ బిజెపికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, బిజెపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ల, మాల ల పాలన నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సామాజిక న్యాయాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలు ఉన్న ఒక్క పార్లమెంట్ స్థానాన్ని సైతం మాదిగలు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలను, నేతకాని లను అవమానపరిచిందన్నారు. రాష్ట్రంలో మూడు ఎస్సీ ఎంపీ స్థానాలైనా వరంగల్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనకు వంత పాడుతూ, ఒకే కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను కేటాయించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుటుంబ పాలన అని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గడ్డం కుటుంబం ది రాజరిక పాలన నడుస్తుందని, మిగతా సామాజిక వర్గాలను ఎదగకుండా ఒక కుటుంబం మాత్రమే కుటుంబ పాలన చేస్తుందని విమర్శించారు. నియోజకవర్గం లో గడ్డం కుటుంబాన్ని అంతం చేయాలంటే బిజెపి పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ల ఏబిసిడి వర్గీకరణ జరగకుండా అడ్డుపడింది సైతం గడ్డం వెంకటస్వామి కుటుంబమే అని ఆరోపించారు. మే 9న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో జరగబోయే బహిరంగ సభకు మాదిగలు, నేతకానిలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నూరి శ్రీనివాస్, జిలకర శంకర్, ఆసంపల్లి శివకుమార్, కుషనపల్లి రాజలింగు, చిలుముల రాజకుమార్, సునాని తరంగి, ఎల్కరి రాజేష్, ఇడిగిరాల అరుణ్, మాదుగుల రాజ్ కుమార్, తైదల మారుతి, ఆసంపల్లి అనిల్, గారే కుమార్, అసంపల్లి రమేష్, కాంపల్లి కుమార్, రామగిరి వరుణ్, నక్క శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని రుద్రూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలను కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీల డబ్బులు వెంట వెంటనే అందే విధంగా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ,ఉపాధి హామీ కూలీలు, తదితరులు, ఉన్నారు.

# బిఆర్ఎస్ కు ఓటు వేసి పదేళ్లు కష్టాలు అనుభవించాం

### కాంగ్రెస్ గెలిచిన నాలుగు నెలల్లో ఎన్నో పనులు చేసుకున్నాం...

### అభివృద్ధి పనులకు ఎన్నో కోట్ల నిధులను అందించాం...

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఆలోచించకుండా బీఆర్ఎస్ కు ఓటు వేసి పదేళ్లు కష్టాలు అనుభవించామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల లోపే ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బోధన్ నియోజకవర్గంలోని పెగడపల్లి,సాలూర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుండాలి, కుటుంబాలు బాగుపడాలి యువకులు అభివృద్ధి లోకి రావాలి, మహిళలు సంతోషంగా ఉండాలని ఆలోచించే మనస్తత్వం మన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిది అని కొనియాడారు. బీజేపీ ప్రభుత్వం యువకులకు కోటి ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. ఎన్నికలు రాగానే గుడులు, బడుల పేర్లు చెప్పి ఓట్లు అడగడం విడ్డూరంగా ఉ ందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మూడు నెలల్లోనే ముప్పై ఐదు వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే లక్ష ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను కష్టాల పాలు చేస్తున్నారని బీజేపీ నాయకులపై మండిపడ్డారు. రైతులకు లోన్లు మాఫీ చేస్తామన్నారు. పంట నష్ట పరిహారం రైతుల ఖాతాలల్లో పడుతున్నాయన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అబద్ధపు మాటలు చెప్పి కేసీఆర్ ప్రజలను మోసం చేసిందని దుయ్యాబట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే యువకులకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు , యువకులు ఆత్మా త్యాగాలు చేసుకుంటే తెలంగాణ వచ్చిన తరువాత ఉద్యోగాలు కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఏఒక్క ఉద్యోగాలు కూడా ఈ పది సంవత్సరాలలో భర్తీ చేయలేదన్నారు. యువతకు అండగా ఉండాలని,యువతకు మంచి దారి చూపించాలని రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో మూడు మాసాల కాలంలోనే ముప్పై ఉద్యోగాలు భర్తీ చేసామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఆరు లక్షల ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ బిజెపితో కలిసి చక్కెర ఫ్యాక్టరీని 50శాతం ప్రైవేటు వాళ్లకు అమ్మేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రైవేట్ రంగంలో ఉన్న చక్కెర కర్మాగారం ప్రభుత్వ పరం చేస్తారని భావించామన్నారు. సుదర్శన్ రెడ్డి రైతుల కష్టాలు తొలగించాలని ఉద్దేశంతో చక్కర కర్మాగారాన్ని తెరిపించాలని లక్ష్యంతో పాదయాత్ర చేపట్టిండని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీతో కలిసి చక్కర కర్మగారాన్ని తెరిపించే విధంగా హామీ తీసుకొన్నారని, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి చక్కర కర్మకారాన్ని సందర్శించి ప్రణాళిక ఏర్పాటు చేసి సెప్టెంబర్ 17న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ నిర్ణయం తీసుకొని డిసెంబర్ 25 నాటికి క్రషింగ్ ఆరంభింప చేసే విధంగా కార్యచరణ రూపొందిస్తుందన్నామన్నార. ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల ధరలు అమాంతం పెంచేసి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వరి ధాన్యం క్వింటాకు మూడు వేల చేస్తామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారని బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అనడం సిగ్గుచేటన్నారు. బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి రైతుల కష్టాలను తెలుసుకుని రైతు బిడ్డగా రాబోయే ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ చేయించాల్సిన బాధ్యత తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. మహిళలకు ఆత్మ రక్షణ కొరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆటోలకు, క్యాబ్లకు ప్రతినెలా పెన్షన్ కల్పించి వారిని ఆదుకుంటామని తెలిపారు. తెలంగాణలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పీసీసీ డెలిగేట్ గంగశంకర్, మండలం అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, అల్లే రమేష్, శ్రీను, అశోక్, హన్మంత్ రావు, అనిల్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచర్ల గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్.



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ , ఆధ్వర్యంలో కంచర్ల గ్రామానికి చెందిన నాయకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి షబ్బీర్ అలీ ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి చెందుతుంది, అని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకళమాధవరెడ్డి, కుమ్మరి చంద్రం, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి,నర్సా గౌడ్, స్వామి, మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, భీమ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# ఈ నెల 10న ఎల్బీ స్టేడియంలో మోడీ భారీ బహిరంగ సభ

హైదరాబాద్ : ఎన్నికల ప్రచార పర్వం నాలుగు రోజుల్లో ముగింపునకు చేరుకుంటున్న తరుణంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ప్రధానమంత్రి మోడీ నుంచి రాష్ట్ర నాయకుల వరకు హెూరెత్తిస్తున్నారు. చివరిగా ఈ నెల 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. కాగా ప్రధాని మోడీ పర్యటనలో భాగంగా హైదరాబాద్ రాజ్ భవన్‌లో మంగళవారం రాత్రికి బస చేసి, బుధవారం ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకుంటారు. ఉదయం 8 గంటలకు అక్కడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పర్యటనలో ఉదయం 8:30 గంటలకు మోదీ వేములవాడ శివారులోని బాలానగర్ దగ్గర ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా గుడి చెరువు ప్రాంగణంలోనే హెలిప్యాడ్ సిద్ధం చేశారు. అనంతరం ఉదయం 10 గంటలకు వరంగల్‌లో జరిగే ప్రచార సభకు హాజరవుతారు. వరంగల్ సభ పూర్తి కాగానే అక్కడి నుంచి హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి ఏపీకి వెళ్తారు. మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాలకు రాజంపేట బీజేపీ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత రాత్రి 7 నుంచి 8 గంటలకు విజయవాడలో జరిగే రోడ్ షోలో పాల్గొంటారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు ప్రధాని మోడీ రోడ్ షోలో పాల్గొంటారు.

### నేడు తెలంగాణకు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్

ఈ నెల 8 రాత్రి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు రానున్నారు. మే 9న ఉదయం 9 గంటలకు భువనగిరి నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారు. ఇక కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సైతం తెలంగాణలో పర్యటించనున్నారు. రాజ్ నాథ్ సింగ్ మే 9న హైదరాబాద్‌కు చేరుకుని ఉదయం 9 గంటలకు వరంగల్‌లో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు . అనంతరం ఉదయం 11 గంటలకు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని బాన్సువాడలో జరిగే బహిరంగ సభలోనూ రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారని బిజెపి వర్గాలు తెలిపాయి.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
08-05-2024



# బిజెపి కబంధహస్తాల నుండి దేశాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**సిపిఐ బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపిద్దాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి, దేశాన్ని, రాజ్యాంగాన్ని ,ప్రజలను రక్షించు కుందామని, అదేవిధంగా సిపిఐ బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టడంలోని ఏఐటీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మోసపూరిత, కుట్రలు, కుత్రంతాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తుందని ఆరోపించారు. ఒకప్పుడు నష్టం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తామని, ఆతర్వాత కల్లబొల్లి కబుర్లతో లాభాలు వచ్చే సంస్థలను సైతం అమ్మకానికి పెట్టారని, ఇప్పుడు ఏకంగా ప్రభుత్వం వ్యాపారం చేయ బోదంటూ ప్రభుత్వ రంగ పరిశ్రమలు, గనులు, రవాణా, టెలికాం, బ్యాంకులు, ఇన్సూరెన్స్, తదితర ప్రభుత్వ రంగాలను, ఆఖరికి దేశ రక్షణ కోసం పని చేసే రక్షణ రంగాన్ని సైతం వదలలేదని, ల్యాబ్,ఇస్రో లాంటి ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థలను సైతం అంబానీ, ఆదాని లాంటి పెట్టుబడిదారులకు కారు చౌకగా అమ్మి వేశారని ఆరోపించారు. దేశ సహజ సంపదను బంగారు పళ్లెంలో పెట్టి కార్పొరేటర్లకు అప్పచెప్పారని విమర్శించారు. దీంతో సంతృప్తి చెందక ఆర్థిక బకాసురులైన పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులను 30 నుండి 90 సంవత్సరాల లీజు పేరుతో ధారాదత్తం చేస్తున్నారన్నారు. దేశం 200 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, ప్రతి పౌరుడిపై లక్షల రూపాయల అప్పు ఉందంటే బిజెపి హయాంలో ఎంత మోసం జరుగుతుందో అవగతం అవుతుందని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం ఏకంగా రద్దు చేస్తుందని, బఢా పారిశ్రామికవేత్తల నిర్ణయానికి అడుగులకు మడుగులు ఒత్తుతూ ప్రభుత్వరంగ సంస్థలను దోచుకునేలా చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. అదేవిధంగా ప్రశ్నించే గొంతుకలను దేశద్రోహులని ముద్రిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి బిజెపి దుర్మార్గపు పాలన ఓడించాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజు, నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, పట్టణ సహాయ కార్యదర్శి బండారి రాజేశం నాయకులు బియ్యాల పద్మ, రాయబారపు వెంకన్న, రాయబారపు జనార్దన్, సమేందర్, గడ్డం సంతోష్, ఎస్ కొండయ్య, శ్రీనాథ్, నరసయ్య, మిట్టపల్లి పౌల్ పాల్గొన్నారు.

## అకాల వర్షం...మిగిల్చిన కన్నీళ్లు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులకు కన్నీళ్లను మిగిల్చాయి. మండలంలో చాలా ప్రాంతాలలో చేతికి అందివచ్చిన పంట, భారీ వర్షానికి నీటమునుగగా, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్లెలాల్లో ఉంచిన వడ్లు భారీ వానకు కొట్టుకపోయి, రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. అదే విధంగా భారీ గాలి వానకు మామిడికాయలు నేలరాలాయి. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అబ్దుల్లాద్దీన్ తెలిపారు. జిల్లాలోని నెన్నల మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో కలిసి పోలీస్ సిబ్బంది మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సిఐ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, ప్రజల రక్షణకు పోలీసులు నిత్యం కృషి చేస్తారని, జరగనున్న ఎన్నికల్లో వంద శాతం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతి భద్రతలకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరైనా అక్రమ కార్యకలాపాలు పాల్పడితే ఉపేక్షించలేదని, చర్యలు తప్పవన్నారు. యువత బాధ్యతగా ఉండాలని, అసాంఘిక చర్యలకు పాల్పడితే జీవితం రోడ్డు పాలవుతుందని సూచించారు. యువత మంచి మార్గంలో ప్రయాణిస్తూ, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలా యువత తన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఏసి డేవిడ్ లాల్ తన్సీలామ, సిఐ లు రాకేష్ మిశ్రా, విపిన్ కుమార్,నెన్నల ఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ విజయ్, కానిస్టేబులు అనంతరావు, కృష్ణ, పోలీస్ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 9వ వార్డులోని 33,35 పోలింగ్ బూతులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. పెద్దపల్లి ఎంపీగా వంశీకృష్ణ విజయం సాధిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మే 13న నిర్వహించు ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి, కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, యువకుడు, పారిశ్రామికవేత్త గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్, రాధారపు రాంబాబు, బిరుదుల ప్రదీప్, మొగిలిచర్ల రాజేష్, రాము, పావుశెట్టి రమేష్, నీలం చిరంజీవి, రామిల్ల భూమయ్య, రమణయ్య, ప్రసాద్, మహిళా నాయకురాలు బిరుదుల లావణ్య, స్వాతి, ఈలాల నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ వెనుకబాటుకు కారణం గత పాలకులే

**పెద్దపల్లి ఎంపీ స్వతంత్ర అభ్యర్థి ముల్కల రాజేంద్రప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెద్దపల్లి పార్లమెంట్ వెనుకబాటుకు గత పాలకులే కారణమని పెద్దపల్లి ఎంపీ స్వతంత్ర అభ్యర్థి ముల్కల రాజేంద్రప్రసాద్ మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ కాకా వెంకటస్వామి పెద్దపల్లి నుండి నాలుగు సార్లు ఎంపీగా గెలుపొంది, కేంద్ర మంత్రిగా పనిచేశారని, ఆయన తనయుడు ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెన్నూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారని, ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సైతం గతంలో పెద్దపల్లి ఎంపీ గా ఉన్నారని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి రాజకీయ ప్రస్తానాన్ని మొదలుపెట్టిన కాకా కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంట్ నుండి గెలుపొంది, తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కాకా కుటుంబం పెద్దపల్లి, పార్లమెంట్లో పరిధిలో ఎన్ని ఫ్యాక్టరీలు పెట్టి ఎంతమందికి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని ప్రశ్నించారు. కనీసం పట్టణంలో ఉన్న లెదర్ పార్క్ ను సైతం ప్రారంభించలేదని, అదేవిధంగా సింగరేణి కార్మికులకు ఐటీ మాఫీ చేయించలేదని ఆరోపించారు. అధికారంలో ఉన్న ప్రతి పార్టీలో కాకా కుటుంబం ఉండేదని అయినప్పటికీ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిని వారు పట్టించుకోలేదని విమర్శించారు. అదేవిధంగా పెద్దపల్లి ఎంపీగా బాల్క సుమన్ ను, బోర్లకుంట వెంకటేష్ నేత లను టిఆర్ఎస్ నుండి గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ కు వారు చేసింది శూన్యమని విమర్శించారు. సింగరేణి కార్మికుడిని అని చెప్పుకునే మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఏమిటో తెలపాలని ప్రశ్నించారు. గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి రాష్ట్రంలో ఉన్నాడా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాడా ముందు చూసుకోవాలని హితవు పలికారు. పెద్దపల్లి పార్లమెంట్ ను అభివృద్ధి చేయని కుటుంబం నుండి వచ్చిన మూడోతరమే గడ్డం వంశీకృష్ణ అని ఎద్దేవా చేశారు. వీరందరికీ ఓటు వేయడం వల్ల పెద్దపల్లి పార్లమెంట్ కు ఎటువంటి ఉపయోగం లేదని, గడ్డం వంశీకృష్ణ కు, కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేస్తే మన సమాధులు మనమే తవ్వుకున్నట్లే అవుతుందని తెలిపారు. మే 13న జరుగు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిచేందుకు స్థానికుడైన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ముల్కల రాజేంద్రప్రసాద్ వజ్రం గుర్తుకు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే, నియోజకవర్గంలో అభివృద్ధి సాధిద్దామని పిలుపునిచ్చారు.

## పోతంగల్ విఠలేశ్వర మందిరాన్ని దర్శించుకున్న బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని విఠలేశ్వర ఆలయాన్ని మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం స్థానికంగా అక్కడే ఉన్న కుమ్మరి సంఘం ప్రతినిధులను కలిసి వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి విచ్చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్ర సభకు కామారెడ్డికి తరలి వెళ్లిన భరోసా నాయకులు....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర సభను విజయవంతం చేయడానికి బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీకి చెందిన బారాస నాయకులు, ముఖ్య కార్య కర్తలు, ప్రత్యేక వాహానాలలో కామారెడ్డికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్ కు , బారాస పార్టీకి అనుకూలంగా నినాదించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఏడవ వాడు కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ తోపాటు బారాస నాయకులు చాకలి పర్వయ్య, పుట్టి సాయిలు, గుండా గంగాధర్, జగన్నాథం శివ కుమార్, సింగీతం విజయ్ కుమార్ తో పాటు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బారసా నుండి పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం సోంపూర్, ఎత్తోండ, ఎత్తోండ క్యాంప్, గ్రామంలో మంగళవారం పలువురు బారాస కార్యకర్తలు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బారసా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధ రంగ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తనయుడు ఏనుగు నిఖిల్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి కై కాంగ్రెస్ నీ గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్ల మెంట్ నియోజక వర్గ యం పి అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి నీ గెలిపించాలని యం పి పి ముప్పాని ఆశ జడ్పీటీసి పందిళ్ల పల్లి పుల్లా రావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి లు అన్నారు మంగళ వారం మండల పరిధిలోని కూడలి సర్వారం గోల్ తండా బుర్క చర్ల గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రం లో నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ యే నని కాంగ్రెస్ పార్టీ తో ప్రతి ఒక్కరు అభివృద్ధి లోకి వస్తారని తెలిపారు రాష్ట్రం తో పాటు కేంద్రం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధ్ధిరంలోకి రావడం తో అరుగ్యారంటిలు అమలు చేయడం తో ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ప్రతి రైతుకూ రెండు లక్షల రూపాయలు వరకు రుణ మాఫీ చేయడం జరిగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపాటి గురువ రెడ్డి రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూధన్ రెడ్డి మాజి సర్పంచ్ ఎల్లయ్య పులి ఈదయ్య జానకి రాములు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (08-05-24)ff_times of varha main (13-2).qxd 5/8/2024 6:11 AM Page 6



# బలరాం నాయక్ గెలుపే లక్ష్యం చిన్న గూడూరులో కాంగ్రెస్ శ్రేణులు..!

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండల కేంద్రంలో ఐదవరోజు ఇంటింటా ప్రచారం బలరాం నాయక్ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం కొనసాగించడం జరుగుతుంది గ్రామ ప్రజలు ఈసారి బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలిపించడమే కాకుండా రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని మహిళలు ముందుకు వచ్చి ప్రచారాన్ని స్వచ్ఛందంగా కొనసాగిస్తున్నారు మరియు తీర్మాన్ మల్లన్న ఎమ్మెల్సీ అభ్యర్థిగా గ్రాడ్యుయేట్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధా గాని నాగేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్యం రమేష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గంగరబోయిన శీను యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైనార్టీ అధ్యక్షుడు జాంగిర్ భాష దాసరి శీను గంగాధర ఉప్పలయ్య గంగర బోయిన వెంకన్న ఓర్సు వీరన్న అనంతగిరి బ్రహ్మం మొగిలి ఎల్లయ్య మొగలగాని రాములు గుండ్ల నిరంజన్ పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు నాకు తెలుసు అంటూ... పోలీసుల పేరు చెప్పుకొని పైసలు వసూల్



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు నాకు తెలుసు.. ఎమ్మెల్యే వెంటే ఉంటానని పోలీస్ ల పేరు చెప్పి బెదిరించి ఇసుక, ఇతర వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మెదక్ పట్టణ సీఐ దిలీప్ తెలిపారు.మెదక్ పట్టణం ఇందిరా పురి కాలనీలో నివాసం ఉండే అముద రఘు పోలీస్ ల పేరు చెప్పి మెదక్ లోని ఇసుక, ఇతర వ్యాపారాలు చేసుకునే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసినట్టు తెలిపారు. తనకు సీఎం రేవంత్ రెడ్డి తెలుసని, అతడి తమ్ముడితో మంచి సంబంధాలు ఉన్నట్టు వ్యాపారులతో చెప్పినట్టు తెలిపారు. ఎమ్మెల్యే తనవెంట ఉన్నాడని వ్యాపారులను బెదిరిస్తూ వారి వాహనాలు వెంబడించే వాడన్నారు. లాఠీ పట్టుకొని బెదిరిస్తూ దౌర్జన్యాలు చేసినట్టు చెప్పారు. ఇసుక దందా చేయవద్దని బెదిరిస్తూ ఉన్నతాధికారులనంబర్స్ సేకరించి సొంతంగా వాట్సప్ యాప్ గ్రూప్ తయారు చేసి వారి పేర్లు చెబుతూ, వాటికి ఫోన్ చేస్తున్నట్టు నటిస్తూ వారి పేర్లతో డబ్బులు దోపిడీ చేసినట్టు వివరించారు. ఇసుక, ఇతర వ్యాపారులు చెప్పినట్టు వినకపోతే వ్యాపారం ముగించి వేస్తానని బెదించేవాడని అన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశిస్తూ వారిపై అజమాయిషీ చేస్తూ డబ్బులు దోపిడీ చేశాడని తెలిపారు. అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వారిని తన దారికి అడ్డు రాకుండా చూసుకునే వాడని చెప్పారు. రఘు పై గతంలో అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేప్ కేసు ఉందని, హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో ఒక దోపిడీ కేసు, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఏడు కేసులు ఉన్నాయని తెలిపారు. పోలీస్ పేరు చెప్పుకొని, పోలీస్ గా నటిస్తూ దౌర్జన్యం చేసి దోపిడీ చేస్తూ పట్టుబడగా అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు..

### నివాళులర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉషాముళ్ళపూడి కామన్ వద్ద గల సీతారామరాజు విగ్రహానికి నమస్కరించి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, వాలి నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## సంగమేశ్వర్ కాలనీలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని సంగమేశ్వర కాలనీలో పర్యటించి కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ఈసందర్భంగా స్థానికులను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ.... కోటీశ్వరుడు అయినా పేదవారు అయినా స్వంత ఇల్లు అవసరం. బాన్సువాడ నియోజకవర్గంలో పేదవారి స్వంత ఇంటి కలను నిజం చేయడమే నా ఆశయం. ప్రభుత్వ నిధులతో 70 ఎకరాలను కొనుగోలు చేసి సంగమేశ్వర కాలనీ ఏర్పాటు చేసాను. ఇందులోని 1550 ప్లాట్లను స్వంత ఇంటి స్థలం లేని పేదలకు అందించాను.ప్రజలకు అన్ని వసతులు ఉండాలని రూ. 12 కోట్లతో కాలనీలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీలు, కరంటు వంటి వసతులు కల్పించాను.బాన్సువాడ పట్టణానికి 1200 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేశాను.బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేయించాను. ఇందులో 10,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చింది.18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు. వికలాంగులకు రూ. 6000 ఇస్తామన్నారు లేవు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. ఎన్నికల ముందు హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి అయిదు నెలలు అయినా హామీలను అమలు చేయడం లేదు.వాళ్ళు అమలు చేస్తున్న ఏకైక హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సీట్లు దొరకక నిలబడి ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారు.మాట ఇచ్చి నిలబెట్టుకున్న వ్యక్తి కేసీఆర్ .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి వ్యక్తి బ్యాంకు అకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని మోడీ అన్నడు. ఏది లేవు. .అందరు మే 13 న జరిగే పోలింగ్ లో కారు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బారాస సంగమేశ్వర్ కాలనీ ఇంచార్జ, రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏరువాల కృష్ణారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, 7వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సిగొండ, కౌన్సిలర్లు గద మల్ల లింగమేశ్వర్ ముదిరాజ్, డోంట్ కంటి వెంకట్ ,తోపాటు బారాస నాయకులు బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, తో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్లు గురు వినయ్ కుమార్ గురు స్వామి, నార్ల రవీందర్ గుప్తా తోపాటు బాన్సువాడ బారాస పట్టణ మహిళా అధ్యక్షురాలు గుల్లేపల్లి అనిత, బాన్సువాడ ఏఎంసి డైరెక్టర్ కొర్ల ప్రతిమ నరేష్ రెడ్డి, సంగమేశ్వర్ కాలనీ ప్రజలు, బారాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపిద్దాం బోధన్ ను కాపాడుకుందాం : ఎంపీ అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



భారతీయ జనతా పార్టీని గెలిపించి బోధన్ ను కాపాడుకుందామని బిజెపి ఎంపీ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అరవింద్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రోహింగ్యాలకు అడ్డాగా మారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి వెన్ను పోటు చరిత్ర ఉందని ఆరోపించారు. 1985సంవత్సరంలో నాదేండ్ల భాస్కర్ రావు కు గద్దెను ఎక్కించెందుకు ఎన్టీ రామారావుకు వెన్ను పోటు పొడిచిన ఘనత అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఇప్పటి ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిది అని ఎద్దేవా చేశారు. పదేళ్ల క్రితమే ప్రధాని నరేంద్ర మోదీ గల్ఫ్ పాలసీ ఏర్పాటు చేసి ఎడారి దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయులను ఆదుకుంటున్నారని తెలిపారు. నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బోధన్ ను తాలిబాన్ దేశంగా తయారు చేస్తారని ఆరోపించారు. గతంలోనే బోధన్ పట్టణంలో దొంగ పాస్పోర్ట్ లు బయట పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు చేయలేని పసుపు బోర్డు కలను భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతుల కల నెరవేర్చిందని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాం చక్కెర ఫ్యాక్టరీ రేటు ఎంతనో చెప్పాలని అనంతరం బిజెపి ఆధ్వర్యంలో కొత్త మేనేజ్మెంట్ను ఏర్పాటు చేసి ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గుర్తు కమలం పువ్వుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువకులు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పి అరవింద్ కాషాయకాండవోవేసి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు బాలరాజు, వైస్ ఎంపీపీ యోగేష్ తదితరులు ఉన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, మెటీరియల్ పంపిణీకి ఏలాంటి ఇబ్బందులు రావొద్దనిజిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యలయం లోని విడియో కాన్ఫరెన్స్ హల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రలలోని ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఈ నెల 13 వ తేదీన నిర్వహించే ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి 12వ తేదీన ఎన్నికల సామాగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కరోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుతుందన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే పి.ఓ.లు, ఏ.పి.ఓలు,ఓ.పీ.ఓ లు సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి మంచి భోజన వసతులు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు.రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవిఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈ.వి.ఎం యంత్రాలతో భర్తి చేయాలని అన్నారు. పోలింగ్ రోజు సెక్టార్ అధికారులు ప్రైవేట్ వాహనాల్లో ఈ.వి.ఎం యంత్రాల, పోలింగ్ సామాగ్రి తరలించడానికి వీలు లేదని, ప్రభుత్వ వాహనాల్లో పటిష్ట పోలీస్ భద్రత మధ్య సెక్టార్ అధికారులు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద సిబ్బందికి నీడ ఉండే విధంగా చర్యలు చేపట్టి కూలర్లు ఏర్పాటు చేయాలన్నారు, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని డిస్ట్రిబ్యూషన్ రోజు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, ఏ ఆర్ ఓ లు , డీఎస్పీ డా: రాజేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు అకాల వర్షాలు

### ధాన్యం కుప్పలు తడూ వకుండాచూసుకోవాలని రైతులకు సూచించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న మూడు రోజుల పాటు ఆకాల వర్షాలు ఉన్నాయన్న నేపథ్యంలో రైతులు ధాన్యం రాసులు తడవకుండా భద్రపరచాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు టార్పాలియన్స్ తో కప్పి ఉంచాలన్నారు. ఈ సందర్భంగా పీపీసీ కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లకు, రైతులకు ధాన్యం తడవకుండా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఓపిఎంఎస్ చేసిన ప్రకారం రైస్ మిల్లర్ల కేటాయింపు చేసిన ప్రకారం రైస్ మిల్లులకు తూకం పూర్తి చేసిన ధాన్యపు బస్తాలను రవాణా చేయాలని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో విజయవంతం చేయండి

### నిజామాబాద్ లో జరిగిన అమిత్ షా సభలో బిజెపి నిజస్వరూపం బయటపడింది

### సహకార రంగంలో చక్కెర కర్మాగారం నిర్వహిస్తే నిర్వహణ భారం రైతులపై పడుతుంది

### పసుపు బోర్డు నిజామాబాద్ లోనే ఏర్పాటు చేస్తాన్న అమిత్ షా ఐదేళ్లుగా చేయలేదని ఒప్పుకుంటున్నారు

### విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో ను విజయవంతం చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ నియోజక వర్గ ఇంచార్జీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డితో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డీ రోడ్ లో సంక్షేమ పథకాలు, గ్యారంటీ పై సీఎం హామీ ఇస్తారని, వేలాది మంది తరలివచ్చి, విజయవంతం చేయాలని వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. అమిత్ షా నిజామాబాద్ పట్టణంలో నిర్వహించిన సభలో బిజెపి నిజ రూపం బయట పడిందన్నారు. చక్కర కర్మాగారాలు ప్రారంభిస్తాం అని చెప్పిన అరవింద్ చక్కర కర్మాగారాలు సహకార రంగంలో ప్రారంభిస్తామని అమిత్ షా చెప్పడంతో వారి నిజ రూపం బట్టబయలైం దన్నారు. రైతులను మభ్య పెట్టేలా దాట వేసే ధోరణిలో అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. సహకార రంగంలో చక్కర కర్మాగారం నిర్వహిస్తే నిర్వహణ భారం రైతుల పై పడుతుందన్నారు. చక్కర కర్మాగారాలు ప్రభుత్వ నిర్వహణలో చేపట్టెందుకు పునః ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డీ మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారని స్పష్టమైన ప్రకటన చేసిందన్నారు. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేస్తామని అమిత్ షా చెప్పడం ఐదేళ్ల నుంచి ఏర్పాటు చేయలేదనే విషయాన్ని ఒప్పుకుంటున్నారన్నారు. స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. రైతు బంధు అమలు చేస్తున్నాం అని ఆయన గుర్తు చేశారు. రైతులకు సంబంధించిన అంశాలు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణ మాఫీ చేయడంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్ష పాతి అని మరోసారి తెలియజేశారు. బిజెపి రైతులు, రైతు కూలీల పట్ల వివక్షతో పనిచేస్తుందని ఆరోబించారు. బడా వ్యాపార వేత్తలకు లక్షల కోట్లు మాఫీ చేసిందని, దశాబ్ద కాలంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. లక్కమ్ పల్లి సెజ్‌లో వ్యవసాయ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్మూర్, బాల్కొండ నియోజక వర్గాల్లో అత్యదిక మెజారిటీ తో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 5.30 గంటల నుంచి ప్రారంభమయ్యే రోడ్ షో తో పాటు, నిజామాబాద్ పట్టణంలో రోడ్ షోకు వేలాదిమంది హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 08-05-2024
7

## విస్తృతంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పట్టణంలోని 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 3, 14,17 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను, ప్రజలకు వివరించి, ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ, ప్రచారం నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి, పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్, గుడ్ల రమేష్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ అమల్లోకి వస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.మే 13న పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, నాయకులు ఎండి ఇసాక్, కనకం రాజు, ఎండి చోటే మియా, గాదె రాజు, ఎం రామారావు, యెలుకటూరి రాజ్ కుమార్, సుందిళ్ల ప్రవీణ్, దేశమల్ల సిద్దార్థ్, బండ రాకేష్, పచ్చిక చంద్ర తేజ, బచ్చలి మనోహర్, తన్నీరు మాలాద్రి, సిహెచ్ దుర్గాప్రసాద్, సాయికుమార్, వేణు, కాసీపేట స్వామి, కిరణ్, రవికుమార్, శ్రీలత, రమ్య, రాజేశ్వరి, క్రాంతి, సంతోష్, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం గెలుపే లక్ష్యంగా సిపిఎం ఇంటింటి ప్రచారం

### సీపీఎం పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇంఛార్జి ఐలాపురం రాజశేఖర్..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



బాలానగర్ లోని చారబండ రాజు కాలనీ లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటిటికీ కరపత్రాలు పంచుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీ గా పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది హస్తం గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు పదేండ్ల మోడీ పాలన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. ఎమర్జెన్సీ ని మించిన నియంతృత్తో పొగడలు పోతున్నది. రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువల మీద దాడి చేస్తున్నది మతం పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నది మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నది ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నది ఈసారి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మతరాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తున్నది గత 50 ఏళ్లలో గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగింది పెద్ద నోట్ల రద్దుతో లక్షలాదిమందికి ఉన్న ఉపాధికి పోయింది అయినప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేయక కేంద్ర ప్రభుత్వం దీని మీద మరింత నీరుగార్చింది దేశంలో ఆర్థిక అసమదలు పెరిగాయి ఇప్పటికే 17.46 లక్షల కోట్ల బ్యాంకుల అప్పు ఎగవేసిన బడా బాబులకు మళ్లీ అప్పిచ్చేందుకు మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పేదల స్థితిగతులు మాత్రం మరింత దిగజారుతున్నాయి. దేశంలో నిత్యసరవస్తులు బగ్గుమంటున్నాయి అవినీతి లేని బీజేపీ అని చెప్పూనే ఎలక్ట్రోలు బాండ్లతో అతిపెద్ద అవినీతి చేసిన బిజెపి ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు హెచ్చరించిన కూడా బిజెపిలో ఏ మాత్రం బుద్ధి మారలేదు ప్రజలు, కార్మికులు బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి .జగన్ పి. శంకర్ పి .రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి లక్ష్మా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### మార్నింగ్ వాకర్స్‌తో ఎమ్మెల్యే కృష్ణా రావు ముఖాముఖి..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు , మంగళవారం బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి తో కలసి బేగంపేట్ డివిజన్ లో చెకోటి గార్డెన్ పార్క్ నందు ముఖ్య నాయకులతో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నరేష్ , ఇన్చార్జి రాధాకృష్ణ, , సీనియర్ నాయకుడు రఘునాథ్, సత్యనారాయణ గారు , మాజీ మైనార్టీ అధ్యక్షుడు జాంగిర్ బాబా, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**




ఎన్నికల నోడల్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ రెవెన్యూ, డేవిడ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల లెనిన్ వత్సల్ టోప్పో గార్లు వివిధ శాఖల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం మే 13న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పైన సమీక్షించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో ఎఎంఎఫ్ సౌకర్యాలు అయిన లైంటింగ్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ,తదితర అంశాల పైన సంబంధిత నోడల్ అధికారుల ద్వారా ఎన్నికల పనులు మే 10 వరకు పూర్తి చెయ్యాలని,ఏర్పాట్ల పైన సర్టిఫికేషన్ తప్పనిసరి చేసి,పంచాయితీ సెక్రటరీ లు,జిల్లా విద్యా శాఖ అధికారి, అంగన్వాడీ కార్యక్తలు, ప్రతి పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే పోలింగ్ అధికారుల విధులు కేటాయించి రిపోర్ట్ కలెక్టరేట్ కి సమర్పించాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితులని సమీక్షించారు. పోలింగ్ కు ముందు చేయవలసిన వెబ్ కాస్టింగ్ తదితర ఏర్పాట్లు,అలాగే పోలింగ్ తర్వాత చేయవలసిన ట్రాన్స్పోర్ట్ తదితర అంశాల పైన చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు,ఎన్నికల నియమావళి ననుసరించి అధికారులతో దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క నోడల్ అధికారి వారి వారికి కేటాయించిన విధులను మరొక్క సారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి కంప్లైట్ రాకుండా చూడాలని,ఏదైనా కంప్లైంట్ వచ్చినట్లు అయితే సీరియస్ యాక్షన్ ఉంటుందని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం డేవిడ్ మాట్లాడుతూ ఎవియం భద్రత, అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధి విధానాల ఎన్నికల నోడల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు

# బీసీలంతా ఏకమైతేనే రాజ్యాధికారం

### బీసీలు రాజ్యాధికారం చేపట్టేందుకు జర్నలిస్టులు కృషి చేయాలి

### సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




రాజ్యాధికారం కోసం మరో ఉద్యమం చేపట్టాలి, బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాలి, బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ, మోడీ హయాంలో అన్ని రంగాల్లో బీసీలకు అవకాశాలు, విద్య, కేంద్రీయ విద్యాలయాలయాల్లో బీసీలకు రిజర్వేషన్లు, బీసీలు రాజ్యాధికారం చేపట్టేందుకు జర్నలిస్టులు కృషి చేయాలి, బీసీ ముఖ్యమంత్రి ప్రకటించిన ఘనత బిజెపిదే, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపిదే, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, బీసీలు రాజ్యాధికారం చేపట్టాలంటే మరో ఉద్యమం జరగాలని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని హొటల్ సెంట్రల్ కోర్టులో బీసీ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రకులాల చేతిలో మీడియా సంస్థలు ఉన్నప్పటికీ పనిచేస్తున్నది బీసీ జర్నలిస్ట్ లేనని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని, ఇందులో భాగంగా కాకా కలేకర్ కమిషన్ వేస్తే దానిని కనుమరుగు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం తర్వాత సూచించిన నేపథ్యంలో నెహ్రూ మూలంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రాలేకపోయాయని అన్నారు. బీసీలు కేవలం ఎవరి కులాలకు వారు కాకుండా బీసీ కులాలు అందరూ ఏకమై బీసీలుగా ముందుకు సాగితే బీసీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీలకు మోసం చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం మాట్లాడుతూ బుద్ధి జీవులైన జర్నలిస్టులు అందరూ ఏకమై బీసీ రాజ్యాధికార దిశగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. బీసీ జర్నలిస్టుల వాదం గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా కార్యచరణ రూపొందించి భవిష్యత్తులో బీసీ జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషిస్తేనే బీసీల రాజ్యాధికారం సాధ్యమన్నారు. స్వాగత ఉపన్యాసం సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ అనాదిగా అగ్రకులాల నేతలు అందరూ ఏకమై ఎదుగుతున్న బీసీ నాయకులను అణగదొక్కే ధోరణి మొదటి నుండి వస్తుందని అన్నారు. బీసీ జర్నలిస్టులు అందరి ఏకమై అగ్రకుల నాయకుల ఆధిపత్యాన్ని తగ్గించి, బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని జర్నలిస్టులను కోరారు. కాళోజి టీవీ సీఈవో దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ప్రభుత్వమే మారిందని వెలమ దొర ప్రభుత్వం పోయి రెడ్డి అధికారంలోకి వచ్చారని ద్వారా బీసీలకు న్యాయం జరగదని అన్నారు. రాజకీయపరంగా పదవులతో పాటు ఇతర కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో సైతం అగ్రకులాలకు అగ్ర తాంబూలం వేశారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలంటే రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చే మరో ఉద్యమం జరగాలని తద్వారా అనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న బుద్ధి జీవులుగా కొనసాగుతున్న బీసీ జర్నలిస్టులు అందరం ఏకమై బిసి రాజ్యాధికార దిశగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యం లేకపోవడం మూలంగానే ఇంకా అగ్రకులాల చేతిలో అధికారం ఉంటుందని బీసీలంతా ఏకమై రాజ్యాధికార దిశగా పోరాటం చేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గోపి యాదవ్, కోట్ల చంద్రకాంత్, సతీష్ ముదిరాజ్, తేళ్ల హరికృష్ణ, కార్టూనిస్ట్ నారు తదితరులు పాల్గొన్నారు...

# వర్షబీభత్సంతో చెట్టు కూలి యువకుడు మృతి







**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**
వర్షబీభత్సం ఒకరి ప్రాణాలను బలి తీసుకుంది. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాలలో చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం వర్ధన్నపేట మండలం లో ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం పడిసింది. ఈ నేపథ్యంలో కట్ర్యాల గ్రామ శివారులో పెద్ద చెట్టు ఒక్కసారిగా కూలి అటుగా వస్తున్న ట్రాక్టర్ పై పడింది. ఈ ప్రమాదంలో ఇల్లంద గ్రామానికి చెందిన ఆబర్ల దయాకర్ (22) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు. పశువులకు గడ్డి తీసుకురావడానికి ట్రాక్టర్లో వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. మరోవైపు వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై చెట్టు కూలడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై కూలిన చెట్టును తొలగించి, ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# కవిత గెలుపు తథ్యం

### మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మానుకోట గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో రాబోవు ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని మాలోతు కవిత గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిందని ఆరోపించారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప అన్ని హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక రాష్ట్రంలో కరువును సృష్టించిందని మండిపడ్డారు. గత పదేళ్లుగా రాష్ట్రం మాజీ సీఎం కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ఉందని,నేడు కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మానుకోట ఎంపీగా కవిత ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మచ్చలేని నేతగా ఉన్న ఎంపీ కవితను మరోమారు గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మరో మారు కవితని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకై స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాల లైబ్రరీ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ అరుణ రాంబాబు,రామడుగు అచ్చుతరావు,కుడితి మహేందర్ రెడ్డి, గుగులోతు వెంకన్న, చర్లపల్లి శీను, పుల్లయ్య,నాగార్జున,మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
08-05-2024


# ఆత్మీయ సమావేశాలతో అదరగొడుతున్న
# కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

- భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం
- 47 మండలాలు, 383 గ్రామాలలో సుడిగాలి రోడ్ షోలు కార్నర్ మీటింగ్‌లు
- మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసి టికెట్ సంపాదించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యూహాత్మక సమావేశాలు అడుగు అడుగు అడుగున నీరాజనాలు
- క్రోధినామ సంవత్సరంలో జరుగు పార్లమెంటు ఎన్నికల్లో చరిత్ర రిపీట్ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థి చామల
- ఏకపక్షంగా కాంగ్రెస్‌కు ఓట్లు వేయనున్న ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





10 సంవత్సరాలుగా కెసిఆర్ అహంకార, కుటుంబ పాలన పై కాంగ్రెస్ శ్రేణులు అలుపెరగకుండా చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రజలు అధికార మార్పు కోరుకోవడం తో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలో జరగబోవు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో పార్టీ శ్రేణులు అలుపెరగకుండా 47 మండలాలు 383 గ్రామాలలో సుడిగాలి పర్యటనలు, రోడ్ షోలో, కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తూ చరిత్ర సృష్టిస్తున్నారు. వివిధ కుల సంఘాల తో వ్యూహాత్మకంగా ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ నిశ్శబ్ద రాజకీయ సంగ్రామంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి దూసుకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పై విజయం సాధించి చరిత్ర సృష్టించారు. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాలలో కోమటిరెడ్డి బ్రదర్స్ తమ కంటూ ఒక రాజకీయ ముద్రను సృష్టించుకోవడం సఫలీకృతు లయ్యారు. 2023-24లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి పైల్ల రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించగా, భువనగిరి లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి,, ఇబ్రహీంపట్నం లో మల్ రెడ్డి రంగారెడ్డి, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్‌లో వేముల వీరేశం, ఆలేరులో బీర్ల ఐలయ్య, తుంగతుర్తిలో మందుల సామెల్ లు కాంగ్రెస్ అభ్యర్థులుగా రికార్డ్ స్థాయిలో గెలుపొందారు. భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను అప్పట్లో గెలుచుకున్నప్పటికీ 2019 జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పై కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి వూపు మీదున్న కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అఖండ విజయం సాధించి పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తున్న నేపథ్యంలో కిరణ్ కుమార్‌రెడ్డి తనకున్న అనుభవంతో పోల్ మేనేజ్మెంట్ తో పాటు మానిటరింగ్ వ్యవస్థ తో జాయింట్ ఫోర్స్ టీంతో పర్యవేక్షించుకుంటూ క్షణం క్షణం బూత్ కమిటీల పనితీరును గ్రామ గ్రామాన అడిగి తెలుసుకోవడం, ఈ రోజుల్లో వినూత్నమైన కాంగ్రెస్ పార్టీ వ్యవస్థతో వారిని మానిటరింగ్ చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ గౌడ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ బూర నరసయ్య గౌడ్‌ను అభ్యర్థిగా బరిలో దించగా, బిఆర్ఎస్ పార్టీ గొల్ల కురుమల బిసి సామాజిక వర్గాలకు చెందిన క్యామ మల్లేష్ ను అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ కాంగ్రెస్ పార్టీ అంతుచిక్కని వ్యూహాలతో భారతీయ జనతా పార్టీ గతపది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మత తత్వ విధానాలు, రాముడి గుడి పేరుతో ఓట్లు అడుగుతున్న తీరును, రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని వివరిస్తున్న తీరుతోపాటు రాజ్యాంగాన్ని మార్చడమే గాక బీసీ వర్గాలకు, మైనార్టీ వర్గాలకు కొనసాగుతున్న రిజర్వేషన్లను రద్దు చేస్తారని ఆ పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖమాత్యులు అమిత్ షాలు చేస్తున్న ముస్లిం వ్యతిరేక ప్రకటనలను ఊరూరా ప్రచారం చేయడంతో ప్రజల్లో రహస్య వోటింగ్ విప్లవానికి నాంది పలుకుతుంది. అదేవిధంగా కెసిఆర్ అనుసరించిన కుటుంబ పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం చేయడంతో ఓటర్లు యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన వైపు ముగ్గు చూపడం విశేషం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలతో క్యాడర్ ఊరు ఊరు వాడవాడ, లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించడంతో ప్రతిపక్ష పార్టీల క్యాడర్ ఖంగుతింటున్నట్లు విశ్వసించిన సమాచారం. అంతేగాక గ్రామ గ్రామాన చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచార బృందాలకు మహిళలు హారతులతో నీరాజనాల పలకడంతో క్యాడర్ లో కొత్త ఊపు కనిపిస్తుంది. మున్సిపాలిటీల పరుదులలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు గడప గడపకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గ్యారెంటీలను డప్పు వాయిద్యాలతో భారీ స్థాయి లో ప్రచారం చేస్తున్నారు. వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మరో ఆరు రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుమారు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోనున్నారని రాజకీయ విశ్లేషకు లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానా లను ముక్కుమ్మడిగా ఓడించేందుకు ముస్లిం మైనార్టీలతో పాటు క్రిస్టియన్ మైనార్టీలు ముక్కుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసేందుకు మత పెద్దలు తీర్మానం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక మైనార్టీల గడపగడపకు రాహుల్ గాంధీ క్లారిటీలను, ముస్లిం మైనార్టీలకు ఇచ్చే వాగ్దానాలను వివరించడం చరిత్రలోనే ప్ర ప్రథమమని సెఫాలోజిస్టులు అభిప్రాయపడటం గమనార్హం. ఈ నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి సామర్ల కిరణ్ కుమార్ రెడ్డి సుమారు రెండో నుండి 3 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి చరిత్ర సృష్టించ నున్నారని రాజకీయ విశ్లేషకులు జోస్యం చెప్తున్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్‌ఎస్సే..

మొదటి పేజీ తరువాయి)..

పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇక్కడి కృష్ణా, గోదావరి నదుల నీళ్లను ఇతర రాష్ట్రాలకు తరలించుకోవాలని చూస్తోందని చెప్పారు. 'అబ్‌కి బార్ 400 పార్ అని మోడీ అంటున్నాడు. ఈసారి మోడీ వస్తే పెట్రోల్, డీజిల్ 400 పార్ అవుతాయి' అని అన్నారు. బీజేపీ ఎప్పుడైనా దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీయే తప్ప.. అది పేదల పార్టీ కాదని అన్నారు. తెలంగాణకు ఏనాడూ ఒక్క మంచి పని నరేంద్ర మోడీ చేయలేదని విమర్శించారు. పైగా తెలంగాణ ముచ్చట ఎప్పుడు వచ్చినా తల్లిని చంపి.. బిడ్డను బతికించారని ఓ దిక్కుమాలిన మాట మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపూ మతవిద్వేషం.. ప్రజల మధ్య చిచ్చుపెట్టడం, గందరగోళం చేసుడే తప్ప.. ఏ ఒక్క మంచి పని ప్రజలకు చేసింది లేదని విమర్శించారు. అందువల్ల బీజేపీకి ఓటు వేసినా వేస్ట్ అని, ప్రజలకు ఏం లాభం జరగదని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వమే రానుందని, బీఆర్‌ఎస్‌కు 10 నుంచి 12 సీట్లు ఇస్తే కేంద్రంలో కీలకం అవుతామని చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్‌ఎస్సేనని, కాంగ్రెస్ ఇచ్చిన పథకాలు మెడలు వంచి అమలు చేసే బాధ్యత బీఆర్‌ఎస్ తీసుకుంటుందని అన్నారు. కావునా లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంపగోవర్ధన్, జాజాల సురేందర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు ముజిబుద్దీన్ తదితరులున్నారు.

## లక్ష మెజారిటీతో గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి)..

రివైస్ చేసి పంపించాలని సీఎం రేవంత్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను పునరుద్ధరిస్తామన్నారు. ప్రధాని మోడీ పరిశ్రమలన్నీ గుజరాత్‌కు తరలించుకుపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను 10 ఏండ్లలో నెరవేర్చలేదని, మాజీ సీఎం కేసీఆర్ కూడా అడగలేదని ఆరోపించారు. అందుకే ఈ ఎన్నికలు తెలంగాణ, గుజరాత్ మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. మొన్న డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలు సెమీఫైనల్ మ్యాచ్ అయితే, పార్లమెంటు ఎన్నికలు ఫైనల్ మ్యాచ్ అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్‌ను డకౌట్ చేయాలన్నారు. ఢిల్లీ సుల్తానులను ఎదిరించిన గడ్డ కాకతీయ గడ్డ.. ఇప్పుడు ఒకపక్క మోడీ.. అమిత్ షా, మరోపక్క రాహుల్.. రేవంత్‌రెడ్డి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. ఈ పోరాటంలో కాకతీయుల వారసులైన మీరు నా పక్క వుండి గుజరాత్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. తులసివనంలో గంజాయి మొక్కలా ఒక పక్క ఎర్రబెల్లి, మరోపక్క 'అరూరి' అనకొండ వున్నారని, భూమి కనిపిస్తే అనకొండలా మింగుడేనని విమర్శించారు. బీఆర్‌ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, రెండూ కలిసి దొంగ దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నాయని అన్నారు.

## మూడో దశలో 61.45 శాతం పోలింగ్

మొదటి పేజీ తరువాయి)..

73.68 శాతం, మాల్దాహా ఉత్తర్‌లో 73.30 శాతం, జాంగీపూర్‌లో 72.13 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ హింస, ఓటర్లకు బెదిరింపులు, పోలింగ్ ఏజెంట్లపై దాడులకు సంబంధించి టిఎంసి-బిజెపి, కాంగ్రెస్‌సిపిఎం కూటమి కార్యకర్తలు వేర్వేరుగా పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఉదయం 9 గంటల లోపే ఇసికి 182 ఫిర్యాదులు అందగా వీటిలో అత్యధికం ముర్షిదాబాద్, జాంగీపూర్ నియోజకవర్గాల నుంచే ఉన్నాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఆగ్రాలో 51.53 శాతం పోలింగ్ నమోదు కాగా ఆన్లాలో 54.73 శాతం, బుడౌన్‌లో 52.77 శాతం, బరేలీలో 54.21 శాతం, ఎటాలో 57.07 శాతం, ఫతేపూర్ సిక్రీలో 54.93 శాతం, ఫిరోజాబాద్‌లో 56.27 శాతం, హత్రాస్‌లో 53.54 శాతం, మెయిన్‌పురిలో 55.88 శాతం, సంభల్‌లో 61.10 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి తెలిపింది. యుపిలోని కొన్ని చోట్ల రిగ్గింగ్ జరిగినట్లు ఇసికి ఫిర్యాదులు అందాయి. తమకు రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా బుడౌన్లోని ధోరన్‌పూర్ గ్రామస్తులు పోలింగ్‌ను బహిస్కరించారు. తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఫిరోజాబాద్‌లోని మూడు గ్రామాల ప్రజలు కూడా పోలింగ్‌ను బహిష్కరించారు. కర్నాటకలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడిచూరప్ప, ఆయన కుమారులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, షిమోగ లోక్‌సభ అభ్యర్థి బివై రాఘవేంద్ర, కోడళ్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## రాజకీయంగా ఎదుగుతూనే వడ్డెర కులస్తుల జీవితాలు బాగుపడతాయి

**వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే పార్లమెంట్ ఎన్నికల అనంతరం భారీ బహిరంగ సభ**

**భువనగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి వరికుప్పల కృష్ణ.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అనాధిక సంవత్సరాల తరబడి వృత్తి జాతి చేస్తూ జీవితాంతం వలసలతో కాలం గడిపే జాతి వడ్డెర జాతిఅని, తమను రాజకీయంగా ఎదగకుండా అగ్రవర్ణాలు అణగ దొక్కటంతో తాము ప్రభుత్వ ఫలాల లబ్ధి పొందలేకపోతున్నామని భువనగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి వరికుప్పల కృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. పార్లమెంట్ ఎన్నికల భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ వడ్డెర సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తుల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం భవిష్యత్తులో రాజకీయ పోరాటా లు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో వడ్డెర ఎస్టీ జాబితాలో కొనసాగుతుందని తెలంగాణలో మాత్రం బిసి జాబితాలో కొనసాగడంతో అనేక విధాలుగా తాము నష్టపోతున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తమ హక్కుల సాధన కోసం 15 లక్షల మందితో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించబూతున్నామని తెలిపారు. గతంలో రాహుల్ గాంధీ తమను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. లంబాడీలు ఎరుకలు యానాదులు వడ్డెరలు వంటి వారిని విముక్తి జాతులుగా పరిగణించే వారిని కాలక్రమమైన ఆయా ప్రభుత్వాలు లంబాడీలు, ఎరుకలు, యానాదులను, ఎస్టీ జాబితాలో చేర్చాలని, అత్యంత ధీన స్థితిలో జీవితాలు గడుపుతున్న వడ్డెర కులస్తులను మాత్రం బీసీ జాబితాలో ఉంచడంతో తాము ప్రభుత్వ ఫలాలను పొందలేక పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తమ వడ్డెర జాతి జరగబోవు పోలింగ్లో ధైర్యంగా తమ ఓటు హక్కును వడ్డెర జాతీయ అభ్యర్థి వోడ గుర్తు ఓటు వేసి తమ జాతి ఆత్మాభి ఆత్మాభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తెలంగాణ వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి ఇట్టారి గణేష్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జ్ కుంచపు దేవరాజు ఇతర జిల్లాలో నియోజకవర్గాల నుండి వచ్చిన వందల మంది వడ్డెర నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలను సమూలంగా మార్పు తెచ్చేవి జరగబోవు పార్లమెంటు ఎన్నికలు

**దేశ సంపదనను ప్రధాని మోడీ ఆధాని అంబానీలకు పంచిపెట్టారు.**

**దేశ సంపదలో ప్రజలకు భాగస్వామ్యం ఉండాలని రాహుల్ గాంధీ ఆశయం**

**ఇందిరమ్మ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరుస్తుంది.**

**పార్టీ పట్ల అంకితభావం కలిగిన శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించండి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

# బిజెపి వ్యాపారుల పార్టీ



రైతుబంధు పథకం అమలు పై కొంతమంది రాజకీయ నేతలు ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో అన్నదాతలకు రైతుబంధు పథకం సకాలంలో అమలు చేయలేకపోయామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తపరిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతు సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు గ్యారెంటీలలో భాగంగా అమల్లో ఉన్న రైతు బీమా, పథకం కింద 7624 మధుర చేశామని ఉ ప ముఖ్యమంత్రి వివరించారు. ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకునే అభివృద్ధి పథకాలపై అక్కర్స్తో ఫిర్యాదు చేయడంతో ఈ పథకాన్ని అమలు చేయలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ గ్యారెంటీలు ఒకవైపు ఐతే.. దేశ సంపదను గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం మోడీ, ఆదానిలకు పంచిపెట్టిందని ఆయన వివరించారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరుపుతున్న ప్రచార సభలో వారు 10 సంవత్సరాల దేశాభివృద్ధి కోసం చేసిన అభివృద్ధి పథకాలు, పరిష్కరించని నిరుద్యోగ సమస్య, పెరిగిపోతున్న నిత్యావసర ధరలతో పాటు గ్యాస్ పెట్రోల్, వంట గ్యాస్ ధరలు గురించి దేశ ప్రజలకు వివరించకుండా రామమందిర నిర్మాణం, ముస్లింలకు పుస్తెలతాడులు, మత విద్వేషాలను సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కుటిల రాజకీయాలు చేస్తుందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిశితంగా విమర్శించారు. దేశ ప్రజలకు ఇక్కడి సంపద సమానంగా పెంచాలంటే దేశవ్యాప్తంగా జనగణన చేయాలని పిలుపునిస్తూ భారత దేశ కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చారిత్రాత్మక భారత్ జోడోయాత్ర చేపట్టారని, "నాఫ్ రత్ కి బజార్ మే మహొబ్బత్ కి దుకాన్" నినాదంతో పాదయాత్ర నిర్వహించారని బట్టి విక్రమార్క వివరించారు, అదేవిధంగా ఈశాన్య రాష్ట్రాలలో మరో చారిత్రాత్మకమైన పాదయాత్ర నిర్వహించి దేశ రాజకీయాలలో ఒక ఐకాన్ గా రాహుల్ గాంధీ మిగిలి నారని ఉపముఖ్యమంత్రి వివరించారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు తమకు 400 ఎంపీ స్థానాలను ఇవ్వాలంటూ నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి కోరుతుందని ఆయన తెలిపారు. కాగా గుజరాత్ ద్వయం మోడీ, అమీషా కుటిల రాజకీయాలకు దేశ ప్రజలు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమికి భారీ మెజార్టీతో ఎంపీ స్థానాలలో గెలిపించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ఓటర్లు అత్యధిక మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించి అసెంబ్లీ పంపారని. ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలను మహారాణులుగా చూస్తుంది. డ్వాక్రా మహిళలకు అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణంకింద వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత డిసెంబర్ లో డ్వాక్రా మహిళ లకు వడ్డీలేని రుణాల కింద చెక్కులు పంపిణీ చేశాము అన్నారు. మూడు నెలల్లోనే 30వేల మంది నిరుద్యగులకు ఉ ద్యోగాలు కల్పించాం అన్నారు. మూసి కాలువలు మరమ్మతు చేయాలని నిర్ణయించామని తెలిపారు. సేవా భావం కలిగిన వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘంలో క్రియాశీలకంగా పనిచేసిన యువ నాయకుడు భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066